క్లుప్తంగా

ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలు వెల్లివిరియాలి



అయ్యప్ప సన్నిధానంలో శంబంగి వేణుగోపాలనాయుడు తదితరులు

బొబ్బిలి: ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలు వెల్లివిరియాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు శంబంగి వేణుగోపాల నాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని కోమటిపల్లిలోని అయ్యప్ప స్వామి సన్నిధానాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొట్టాపు అప్పారావు, వైఎస్సార్ సీపీ నాయకులు వెలమల సింహాచలం,అట్టాడ ఈశ్వర రావు, యువత పాల్గొన్నారు.

సక్రమంగా రేషన్ సరుకుల పంపిణీ



కందిపప్పు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ రాజేశ్వరరావు తదితరులు

బొబ్బిలి: రేషన్ సరుకులను సక్రమంగా లబ్ధిదారులకు అందజేయాలని తహసీల్దార్ డోల రాజేశ్వరరావు అన్నారు. పట్టణంలోని 67 రేషన్ దుకాణాల పరిధిలో 35,929 తెల్ల రేషన్ కార్డుదారులుండగా గత నెల 9వేల కార్డులకు వచ్చిందన్నారు. ఈ కార్డుదారులకు తన చేతుల మీదుగా కందిపప్పును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండీయూ ఆపరేటర్లు కార్డు దారులందరికీ కంది పప్పును సరఫరా చేయాలన్నారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచూ రేషన్ పంపిణీని పర్యవేక్షిస్తామన్నారు. పౌర సరఫరాల ఉప తహసీల్దార్ రెడ్డి సాయికృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

డప్పు, చర్మకారుల సమస్యలు పరిష్కరించాలి



హెచ్‌డీటీకి వినతిపత్రం సమర్పిస్తున్న కేవీపీఎస్ ప్రతినిధులు

బాడంగి: జిల్లాలోని డప్పు కళాకారులు, చర్మకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కులవివక్ష సమితి(కేవీపీఎస్) ప్రతినిధి, కార్యకర్తలు రెవెన్యూ కార్యాలయంలో ధర్నాచేసి హెచ్‌డీటీ చిన్నంనాయుడుకు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. దళితులకు ఎస్సీకార్పొరేషన్ కొనుగోలు చేసి ఇచ్చిన భూములపై హక్కు కల్పించాలని, పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ఇచ్చిన భూములపై రుణాలు రీషెడ్యూల్ చేయాలని డిమాండు చేశారు. జిల్లాలో దళితులు 45 సంవత్సరాలుగా సాగు చేసుకొంటున్న భూములకు పట్టాలు ఇవ్వడం లేదని దీనిపై ఈ నెల 11వ తేదీన చలో కలెక్టరేట్ నిర్వహించడం జరుగుందన్నారు. వినతిపత్రాన్ని ప్రభుత్వానికి అందజేస్తామని హెచ్‌డీటీ హామీ ఇచ్చారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



రేగిడి: అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న మండల ప్రత్యేకాధికారి కల్యాణ చక్రవర్తి

రేగిడి: గ్రామాల్లో చేపడుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మండల పరిషత్ ప్రత్యేకాధికారి ఎ.కల్యాణ చక్రవర్తి అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమావేశమైన ఆయన అభివృద్ధి పనులపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీ గృహ నిర్మాణాలు, జల్‌జీవన్ మిషన్ కుళాయిల ఏర్పాటు, గడప గడపకు నిధులతో నిర్మిస్తున్న రోడ్లు, కాలువలు, నాడు-నేడు పనులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీవో భాస్కరరావు, పంచాయతీ రాజ్ జేఈ రామకృష్ణ, ఏపీఎం గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విగ్రహ ప్రతిష్ట

రాజాం: స్థానిక పట్టణంలోని సత్యనారాయణ పురం తెలగ వీధిలో దాసాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త చెలికాన బదిరీ సత్యనారాయణ, ఆలయ నిర్వాహకులు గంధవరపు చినవెంకటరావు ఓ ప్రకటనలో శుక్రవారం వెల్లడించారు. శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ కార్యక్రమం ఉంటుందని, ఆలయ ప్రధానార్చకులు భట్టరు శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో వాస్తు హోమం, మూలామంత్ర హవనం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజం నిర్మిద్దాం



రాజాం సిటీ: వ్యాధి నివారణపై అవగాహన కల్పిస్తున్న సెయింట్ ఆన్స్ స్త్రీశక్తి సెంటర్ డైరెక్టర్ హిల్డా



రాజాం: బొద్దాంలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి నరేంద్ర, వైద్యారోగ్య సిబ్బంది

ప్రపంచ ఎయిడ్స్ దినం పురస్కరించుకుని, వాడవాడలా ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీలు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యారోగ్య సిబ్బంది వ్యాధి ప్రబలే విధానాలతో పాటు నివారణా మార్గాలను వివరించారు. ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని, అవగాహనతోనే వ్యాధి నిర్మూలన సాధ్యమన్నారు.

–సాక్షి నెట్‌వర్క్.



రేగిడి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎయిడ్స్ నిర్మూలిద్దామని నినాదాలు చేస్తున్న వైద్యారోగ్య సిబ్బంది



వంగర: మండల కేంద్రంలో ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ చేస్తున్న దృశ్యం



సంతకవిటి: మండల కేంద్రంలో జూనియర్ కళాశాల విద్యార్థుల ర్యాలీ



బొబ్బిలి: మండలంలోని పిరిడి పీహెచ్‌సీ వద్ద ఎయిడ్స్‌పై అవగాహన



తెర్లాం: ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు



బాడంగి: సీహెచ్‌సీ నుంచి హెచ్ఐవీపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీటీసీ, వైద్య సిబ్బంది

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



రాజాం: పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జోగులు బర్త్ డే కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



వంగర: కొప్పరలో జరిగిన ఎమ్మెల్యే బర్త్ డే వేడుకల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు

రాజాం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కంబాల జోగులు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజాం పట్టణంతో పాటు రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల్లోని గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి చేరుకుని, ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బర్త్ డే కేక్ కట్ చేసి, అందరికీ కేక్, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, ఎల్.రాజగోపాలనాయుడు, కె.సుదర్శనరావు, వి.విజయ్ కుమార్, కె.శ్రీనివాసరావులు, జెడ్పీటీసీ బి.నర్సింహులు, పీఏసీఎస్ అధ్యక్షుడు వి.చిన్నంనాయుడు, వైస్ ఎంపీపీలు వై.వెంకటేష్, ఎస్.వర్షిణి, పార్టీ జిల్లా కార్యదర్శి టి.రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

వంగర: మండలంలోని కొప్పర గ్రామంలో ఎమ్మెల్యే కంబాల జోగులు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎంపీటీసీ కిమిడి సన్యాసినాయుడు, సర్పంచ్ గర్భాపు నారాయుడు సంయుక్త ఆధ్వర్యంలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు కలిసి ఎమ్మెల్యే బర్త్ డే కేక్ కట్ చేసి, ఎమ్మెల్యేకు బర్త్ డే విషెస్ తెలిపారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కె.ఉమామహేశ్వరరావు, సర్పంచ్‌లు శ్రీనివాసరావు, ప్రవీణ్, కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలు మెరుగుపరచాలి

రేగిడి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగుపరచాలని ఎంఈవో బి.ఎరకయ్య సూచించారు. శుక్రవారం స్థానిక మండల రిసోర్సు కార్యాలయంలో పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశమైన ఆయన విద్యార్థుల విద్యాప్రగతి, మన బడి నాడు-నేడు పనులపై ఆరాతీశారు. అనంతరం విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని సూచించారు.

గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

రాజాం సిటీ: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈవోపీఆర్‌డీ వి.శ్రీనివాసరావు కోరారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా మండలంలోని గార్రాజుచీపురుపల్లి, సోపేరు గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం ప్రధానమంత్రి ఉజ్వల భవిష్యత్ పథకం కింద లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు.

వైఎస్సార్ సీపీతోనే ప్రజలకు మేలు

వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి) కార్యక్రమంతో జై జగన్, జై వైఎస్సార్ సీపీ నినాదాలతో గ్రామాలు హోరెత్తుతున్నాయి. ప్రభుత్వం చేసిన మేలును వివరించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో శుక్రవారం పార్టీ నేతలు ఇంటింటికీ వెళ్లి, నాలుగున్నరేళ్లుగా జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డులు, పార్టీ జెండాలు ఆవిష్కరించారు. గతంలోని టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలని, మేలు జరిిందంటేనే వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి, పార్టీని గెలిపించాలని కోరుతున్నారు. ఏ ఇంటికి వెళ్లినా, ఎవరినడిగినా జగనన్నే మళ్లీ మళ్లీ సీఎం కావాలని జనం కోరుకుంటుండడం పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపుతుండడం విశేషం.

–సాక్షి నెట్‌వర్క్.



రాజాం సిటీ: ఎం.జోగివలసలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ నర్సింహులు, రాజాం రూరల్ కన్వీనర్ రాజగోపాలనాయుడు



మెంటాడ: కెంగువలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ జ్ఞానదీపిక



రాజాం: కొత్తవలసలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ నేతలు శ్రీనివాసరావు, సత్యనారాయణ



వంగర: కొప్పరలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాల బోర్డు వద్ద ఎంపీపీ సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ సుదర్శనరావు



సంతకవిటి: హొంజరాంలో పార్టీ జెండా ఎగురవేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్మోహనరావు, సర్పంచ్ హరిబాబు



బొబ్బిలి: కమ్మవలసలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శంబంగి వేణుగోపాల నాయుడు, జెడ్పీటీసీ శాంత కుమారి తదితరులు



బొబ్బిలి : మున్సిపాలిటీలోని రావు వారి వీధిలో జగనే ఎందుకు సీఎం కావాలంటే ప్రతులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు తదితరులు



తెర్లాం: కుసుమూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మండల అధికారులు, ప్రజాప్రతినిధులు



రేగిడి: చాటాయివలసలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అచ్చెన్నాయుడు, సర్పంచ్‌లు గోవింద, రమణ తదితరులు



రామభద్రపురం: పాతరేగ సచివాలయం వద్ద సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి



మెంటాడ: పెదమేడిపల్లిలో పథకాల బోర్డు ఆవిష్కరించిన ఎంపీపీ సన్యాసినాయుడు తదితరులు



బాడంగి : గొల్లాది సచివాలయంలో ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందిన వివరాలు బోర్డు ప్రదర్శిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నేడు, రేపు ప్రత్యేక ఓటర్ల నమోదు

రాజాం సిటీ: అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఈ నెల 2, 3వ తేదీల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎస్.కె.రాజు ఓ ప్రకటనలో శుక్రవారం వెల్లడించారు. నియోజకవర్గంలోని 284 పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్‌వోలు అందుబాటులో ఉండి, ఓటరు జాబితాలోని తప్పొప్పులు సవరించడంతో పాటు కొత్తగా ఓటుహక్కు కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఓటు వచ్చేలా కూడా చేస్తారని తెలిపారు.

రుణాల రికవరీకి చర్యలు తీసుకోవాలి



కొప్పరవలసలో మహిళా స్వయం శక్తి సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న ఏసీ చిరంజీవి

వంగర: మహిళా స్వయం శక్తి సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు తీసుకున్న రుణాల రికవరీకి చర్యలు తీసుకోవాలని రాజాం వెలుగు శాఖ ఏరియా కో-ఆర్డినేటర్ అలుగోలు చిరంజీవి సూచించారు. శుక్రవారం మండలంలోని కొప్పరవలస, కొండచాకరాపల్లి, కె.కొత్తవలస గ్రామాల్లో మహిళా స్వయం శక్తి సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో సమావేశమైన ఆయన గ్రామాల వారీగా చెల్లించాల్సిన రుణ రికవరీ వివరాలపై సీసీలు, వీవోఏలకు దిశానిర్దేశం చేశారు. ఉన్నతి, స్త్రీనిధి, సీఐఎఫ్, ఎస్‌వీఈపీ, హెచ్‌డీఐఎఫ్, ఎఫ్‌పీవో ద్వారా తీసుకున్న రుణం రికవరీ చేయాలన్నారు. ఈ నెలాఖరు నాటికి శతశాతం రుణ రికవరీ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎంలు ఎం.చక్రపాణి, కె.హేమలత, టి.మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలకు భౌతికశాస్త్రం దోహదం

రాజాం సిటీ: సాంకేతికతలో నూతన ఆవిష్కరణలకు భౌతికశాస్త్రం దోహదపడుతుందని భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.మంజుల అన్నారు. శుక్రవారం స్థానిక జీసీఎస్ఆర్ కళాశాలలో క్వాయూ ఏఆర్‌కేఎస్-2023 పేరిట ఫిజిక్స్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె భౌతికశాస్త్ర ప్రాముఖ్యత, నానో టెక్నాలజీ ఆవశ్యకతను వివరించారు. నిత్య జీవితంలో ఫిజిక్స్ ఒక భాగమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, సెమినార్ తదితర పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.పురుషోత్తం పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ రామకృష్ణ

తెర్లాం: మండలంలో సామూహిక గృహ ప్రవేశాల నాటికి ఇచ్చిన గృహ నిర్మాణాల లక్ష్యాలను పూర్తి చేయాలని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇంజినీరింగ్ సహాయకులు, గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ స్థాయిల్లో నిర్మాణం జరుపుకొంటున్న 294 ఇళ్లను రెండు నెలల్లో పూర్తి చేయాలన్నారు. సచివాలయ స్థాయిలో ఉన్న ఇళ్ల నివేదికలు సమర్పించాలన్నారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు పలు సూచనలు, సలహాలిచ్చారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. పూర్తి పర్యవేక్షణ బాధ్యత హౌసింగ్ ఏఈ ఆనందకుమార్ తీసుకోవాలన్నారు.

సొంతింటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యం

రామభద్రపురం: సొంతిల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం అని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రమామణి, హౌసింగ్ ఏఈఈ సింహాచలంనాయుడులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జగనన్న కాలనీలలో లబ్ధిదారులకు అవసరమైన మౌలిక వసతులు తాగునీరు, విద్యుత్ సౌకర్యం, రహదారులు తదితర మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు. ఈఓపీఆర్‌డీ వెంకటరమణ పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో గర్భిణి ప్రసవం

వంగర: మండలంలోని అరసాడ జంక్షన్‌లో పార్వతీపురం మన్యం జిల్లా, బలిజిపేట మండలం, గళావిల్లికి చెందిన గర్భిణి దళిపతి పార్వతి ఆస్పత్రికి అంబులెన్స్‌లో తరలిస్తుండగా ప్రసవించింది. పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. రాజాం ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఈఎంటీ ఆలుబల్లి జగదీష్, పైలట్ ఎం.శ్రీనివాసరావు సహాయంతో ప్రసవం చేయించారు. ఆమె పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం రేగిడి మండలంలోని బూరాడ పీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు.

ట్రై సైకిల్ అందజేత

సంతకవిటి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని శ్రీహరినాయుడుపేటకు చెందిన చందక ఉపేంద్రకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్‌ను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జి.కేసరి, ఎంపీడీవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ట్రై సైకిల్‌తో ఉపేంద్ర

జోరుగా పింఛన్ల పంపిణీ

వాడవాడలా సామాజిక పింఛన్ల పంపిణీ శుక్రవారం జోరుగా చేపట్టారు. వేకువజాము నుంచే ఇంటింటికీ వలంటీర్లు వెళ్లి, బయోమెట్రిక్, ఐరిష్ ఆధారంగా పింఛన్ నగదు అందజేశారు. ప్రతినెలా ఒకటో తేదీ ఉదయానికే పింఛన్ డబ్బులు అందుతుండడంతో లబ్ధిదారులు ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-సాక్షి నెట్‌వర్క్.



తెర్లాం: దివ్యాంగ పెన్షనర్ లక్ష్మికి వేలిముద్ర వేయిస్తున్న వలంటీర్ గౌరీశ్వరి



బాడంగి: భీమవరంలో వైఎస్సార్ పింఛన్ పంపిణీ చేస్తున్న వలంటీర్ స్వప్న



రామభద్రపురం: ఆరికతోటలో పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ రమామణి



రాజాం: పొగిరిలో పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న కార్యదర్శి వెంకటరమణ

'ఆడుదాం ఆంధ్రా' కిట్లు అందజేత

సంతకవిటి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు చేతులమీదుగా ఆడుదాం ఆంధ్రా కిట్లు శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం పేరిట క్రీడాపోటీలు నిర్వహిస్తోందని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ కిట్లు అందజేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్మోహనరావు

లింగవివక్షను విడనాడాలి

రేగిడి: లింగవివక్షను విడనాడాలని, సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం గోవిందరావు సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద లింగవివక్ష చూపించొద్దని పిలుపునిస్తూ వాల్‌పోస్టర్లు అతికించారు. గ్రామాల్లోని అన్ని వర్గాల ప్రజలకు లింగవివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించాలన్నారు.